రేపు వాహనాల వేలం

పరకాల, డిసెంబర్ 22 : పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల వేలాన్ని ఈ నెల 24న నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11గంటలకు పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలాన్ని నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న వారు అప్‌సెట్ ప్రైస్‌పై 50శాతం డిపాజిట్‌గా చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

దామెర, డిసెంబర్ 22 : మండలంలోని ల్యాదెళ్లలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పిట్టల రమేశ్, సుమన్, శ్రీకాంత్, రోహిత్, ప్రశాంత్, అనిల్, జక్కుల కుమార్ పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

బాలరాజు (ఫైల్)

కాజీపేట, డిసెంబర్ 22 : ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది కాజీపేట రైల్వే టౌన్‌స్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం వెలుగు చూసింది. కాజీపేట జీఆర్పీ ఎస్సై తోట నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని వెంకటాద్రినగర్‌కు చెందిన బాలరాజు (56) చౌరస్తా సమీపంలో కొబ్బరి బోండాల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తుండేవాడు. వ్యాపారంలో నష్టం రావడం, కుటుంబంలో వచ్చిన చిన్నపాటి గొడవలకు మనస్తాపానికి గురై గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఎంజీఎం దవాఖానకు తరలించి పోస్ట్‌మార్టం చేసి శవానికి బంధువులకు అప్పగించామని చెప్పారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

ఉరేసుకుని మరొకరు..

మానసికంగా, ఆర్థికంగా కుంగిపోయిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట పట్టణం 62వ డివిజన్ పరిధిలోని వైఎస్సార్ నగర్‌కు చెందిన అంగడి లక్ష్మికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమారుడు రాజశేఖర్ (32) పట్టణంలో ఆటో నడుపుకుంటు జీవిస్తుండేవాడు. రాజశేఖర్‌కు నాలుగేళ్ల క్రితం కరీంనగర్ జిల్లాకు చెందిన అఖిలతో వివాహం జరిగింది. భార్యాభర్యల మధ్య వచ్చిన మనస్పర్థలతో మూడేళ్ల క్రితం విడాకులు తీసుకుని ఒంటరిగా ఉంటున్నాడు. చాలా రోజుల నుంచి రాజశేఖర్ మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండేవాడు. గతంలో కూడా ఆత్మహత్యాయత్నం చేశాడు. రెండు రోజుల నుంచి రాజశేఖర్ కనిపించలేదు. ఆదివారం ఉదయం వైఎస్సార్ నగర్‌లోని గుడిసెలో నుంచి దుర్వాసన రావడంతో వెళ్లి చూడడంతో ఉరి వేసుకుని కనిపించాడు. తల్లి ఫిర్యాదుతో మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి శవాన్ని బంధువులకు అప్పగించామన్నారు.

బహుమతి అందుకుంటున్న కేడెట్స్

జాతీయ స్థాయిలో ఎన్‌సీసీ కేడెట్స్ ప్రతిభ

మడికొండ, డిసెంబర్ 22 : కర్ణాటక రాష్ట్రం బెల్గాం జిల్లాలో నిర్వహించిన జాతీయ స్థాయి ఎన్‌సీసీ కేడెట్స్ పర్వతారోహణ క్యాంపులో తెలంగాణ కేడెట్స్ ప్రతిభ కనబర్చారు. నాలుగో తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రన్‌కు చెందిన సెకండ్ ఆఫీసర్ శ్రీనివాస్ నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణకు చెందిన 102 మంది ఎన్‌సీసీ కేడెట్స్ అత్యంత క్రమశిక్షణ కలిగిన గ్రూప్‌గా ప్రథమ స్థానం, సోలో డ్యాన్స్‌లో ప్రథమ, టగ్ ఆఫ్ వార్, గ్రూప్ డ్యాన్స్‌లో ద్వితీయ స్థానం సాధించారు. స్క్వాడ్రన్స్ ఇన్‌చార్జి కమాండెంట్ రేవతి అభినందించారు.

In the Court of the II Addl. Senior Civil Judge at Hanmakonda.
IA 187/24
in
O.S.No.: 177/2022
Between:-
Kodati @ Verudelli Devender Rao
... Petitioner/Plaintiff
And
P.Sham Sunder Rao (died) Per Lrs. & others
... Respondents/Defs. Proposed defendants
Notice
1) P.Rama Rao S/o. late Sham Sunder Rao Age: Major (D4)
2) P.Sridevi D/o. late Sham Sunder Rao Age: Major (D5)
3) P.Malathi D/o. late Sham Sunder Rao Age: Major (D6)
4) P.Kamalakar Rao S/o. late Sham Sunder Rao Age: Major (D7)
All are R/o. Daudepalli (V), Elkathurthy (M), Dist, Hanmakonda.
You here by calls upon to appear before the Hon'ble Court on 30.12.2024 at 10.30 am., personally or through your Advocate
The above I.A. is filed U/o. 22. R.4. C.P.C for bring the Lrs of (D1) Late Sham Sunder Rao as proposed Defendants D4 to D7 If you not appear before the Hon'ble Court as Schedule time, the matter will be decided in your absence, hence your present is must before the Hon'ble Court
(By the order of the Hon'ble Court)
Sd/- **Peddi Sathish Kumar** B.Sc., LL.B.
Advocate
H.No: 6-3-158 & 159, Bhramhanwad, Warangal Dist. **Cell: 9849433307**
Dt: 22/12/2024

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద
- కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో తనిఖీలు

విద్యార్థినులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద

హనుమకొండ, డిసెంబర్ 22 : కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. ఆదివారం హనుమకొండ జూలైవాడలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా? నూతన మెనూ ప్రకారం భోజనం అందుతోందా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలపై వార్డెన్, ఫిజికల్ టీచర్, ఏఎన్ఎంలను వాకబు చేశారు. చదవడంలో మెలకువలు చెబుతూ పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ఆదర్శ పాఠశాలగా ఎదగాలని కోరారు. మూడో తరగతి విద్యార్థులతో కలిసి కాసేపు ముచ్చటించి తెలుగు పద్యాలు చదివించారు. కార్యక్రమంలో డీటీడీవో ప్రేమకళ పాల్గొన్నారు.

గడువులోగా ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

హనుమకొండ/కాజీపేట : నిర్దేశిత గడువులోగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద సర్వేయర్లను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ 61వ డివిజన్‌లోని కాలనీలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని గ్రేటర్ వరంగల్‌లో 64 వేల ఇండ్లల్లో సర్వే చేయాల్సి ఉండగా, 161మంది సర్వేయర్లను నియమించినట్లు తెలిపారు. డివిజన్ వారీగా ప్రతి 500 మంది దరఖాస్తులకు ఒక సర్వేయర్‌ను నియమించి డిసెంబర్ 31లోగా సర్వే పూర్తి చేయాలని నిర్దేశించినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేవలం 4వేల దరఖాస్తులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. సర్వేలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, దరఖాస్తుదారులు ఎవరైనా తమ పేర్లు లేవని అడిగితే మళ్లీ వివరాలు తీసుకుని పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, జీడబ్ల్యుఎంసీ వార్డు ఆఫీసర్ హరినాథ్, హౌసింగ్ డీఈ సిద్ధార్థనాయక్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి..

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట, డిసెంబర్ 22 : పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. దర్గా కాజీపేటలో పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పెన్షనర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పెన్షనర్లు 18 ఏండ్ల క్రితం సంఘం ఏర్పాటు చేసుకుని సభ్యులు, గ్రామ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం 70 ఏండ్లు నిండిన మోడెం సమ్మయ్య, రాందాస్, కవి శనిగరపు రాజమోహన్, సట్ల గట్టయ్య, రాజారం కబీర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబూబక్కర్ పాల్గొన్నారు.

29న ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 22 : తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-17 చదరంగ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్న తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే బాలబాలికలు 2008 సంవత్సరంలో, ఆ తర్వాత జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులన్నారు. పోటీలను హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ ఎదురుగా ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు నగదు బహుమతితో పాటు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు, మరిన్ని వివరాలకు 90595 22986లో సంప్రదించాలని కోరారు.

ఎండు గంజాయి, వ్యక్తి అరెస్ట్ చూపుతున్న సీఐ సంతోష్‌కుమార్

1,100 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం

ఆత్మకూరు, డిసెంబర్ 22 : అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర సమీపంలో ఆదివారం రాత్రి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో ఎండు గంజాయిని వరంగల్ నగరానికి తరలిస్తుండగా పట్టుకున్నామని సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. పెద్దాపురం గ్రామానికి చెందిన ఒర్రె వంశీకృష్ణ 10నెలల నుంచి అక్రమంగా వరంగల్ నగరంలోని తన స్నేహితులకు ఎండు గంజాయి అందజేస్తున్నారన్నారు. అతని వద్ద 1,100 గ్రాముల ఎండు గంజాయి, ఆటో స్వాధీనం చేసుకుని వంశీకృష్ణను అరెస్ట్ చేశామన్నారు. గంజాయి విలువ రూ.27,500 ఉంటుందన్నారు. సిబ్బంది రమేశ్, క్రాంతికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు ఉచిత వడ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఉచిత విత్తనాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

శాయంపేట, డిసెంబర్ 22 : శాయంపేటలోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా సన్న వడ్లను ఒక్కొక్కరికి 15కిలోల చొప్పున ఉచితంగా 20 మంది రైతులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. అలాగే రూ.4.98లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను 19 మందికి అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలోనే రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉగాది నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందిస్తామన్నారు. ఎంపీవో రంజిత్, ఏఈవోలు రాకేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రవీందర్, బుచ్చిరెడ్డి, చక్రపాణి, రవి పాల్గొన్నారు. కాగా, జాతీయ ఆహార భద్రతా పథకంలో ఉచితంగా ఇచ్చిన వడ్ల విషయంలో పత్తిపాక గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధి, ఏఎంసీ డైరెక్టర్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడున్న మరికొందరు నాయకులు వారిని వారించారు. కాంగ్రెస్ నాయకులకే ఉచిత వడ్లను ఇచ్చారని, నిబంధనలు పాటించలేదని విలేకరులు ఏవోను ప్రశ్నించడంతో అధికార పార్టీ నాయకులు ఇచ్చిన జాబితానే తీసుకుని ఎంపిక చేశామని ఏవో గంగాజమున చెప్పారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

మడికొండ, డిసెంబర్ 22 : మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆదివారం ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎవరిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడొద్దని, భూ పంచాయితీల్లో తలదూర్చొదదని సూచించారు. కొట్లాటలు, గలాటాల్లో తలదూర్చితే పీడీ యాక్టు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. సత్ప్రవర్తన కల్గిన వారిపై రౌడీషీట్ తొలగిస్తామని పేర్కొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్

ఐనవోలు : అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న డీఎస్పీ నాయకులు

అమిత్ షాపై చర్యలు తీసుకోవాలి

ఎల్కతుర్తి/ఐనవోలు, డిసెంబర్ 22 : భారత రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమిత్ షాపై వెంటనే చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రేణికుంట్ల సాంబయ్య, శనిగరం వెంకటేశ్, జల్లి సారయ్య, సంతోష్, గడ్డం భిక్షపతి, అంబాల రవి, చందర్‌రావు పాల్గొన్నారు. అమిత్‌షా బహిరంగా క్షమాపణ చెప్పి.. పదవికి రాజీనామా చేయాలని ధర్మసమాజ్ పార్టీ ఐనవోలు మండలాధ్యక్షుడు కొత్తూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు. అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేక చేసి, అమిత్‌షా చిత్రపటాన్ని దహనం చేశారు. మండల ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి నస్కుల రాజేందర్, ట్రెజరర్ బరిగెల విష్ణు, అనిల్, తరుణ్, ఉదయ్, జయపాల్, నర్సయ్య ఉన్నారు.

గంజాయి మొక్క పెంచుతున్న వ్యక్తిపై కేసు

హసన్‌పర్తి, డిసెంబర్ 22 : మండలంలోని మల్లారెడ్డిపల్లికి చెందిన కొత్తూరు కిషన్ తన వ్యవసాయ పొలంలో గంజాయి పెంచుతున్నాడనే సమాచారం మేరకు హసన్‌పర్తి పోలీసులు ఈ నెల 21 తేదీన తనిఖీలు చేశారు. పొలంలో ఒక గంజాయి మొక్క పెంచుతున్నట్లు గుర్తించి అతడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చేరాలు తెలిపారు. నిషేధిత గంజాయి మొక్కలు పెంచితే కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్ గౌరిశెట్టి జగన్‌మోహన్

ఎస్పీఆర్‌లో ఘనంగా రామానుజన్ జయంతి

హసన్‌పర్తి, డిసెంబర్ 22 : ఎల్లాపూర్ శివారులోని ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ గౌరిశెట్టి జగన్‌మోహన్ మాట్లాడుతూ.. గణితశాస్త్రం ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయుడు రామానుజన్ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషగిరిరావు పాల్గొన్నారు.

దాస్యం వినయ్ భాస్కర్‌కు కేక్ తినిపిస్తున్న పొన్నాల లక్ష్మయ్య

బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

హనుమకొండ, డిసెంబర్ 22 : బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశంలో అన్ని మతాలకు సమాన గౌరవం, సముచిత స్థానం ఉంటుందన్నారు. ఏసు ప్రభువు శాంతిమార్గం, క్షమాగుణం అందరికీ ఆదర్శమని తెలిపారు. ప్రభువు జీవనాన్ని, బైబిల్ సారాన్ని పాస్టర్లు వాక్యరూపాల్లో తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ వైర్మెన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, బీఆర్ఎస్ నాయకులు నయీముద్దీన్, మిట్టపల్లి రమేశ్, పార్టీ శ్రేణులు, పాస్టర్లు పాల్గొన్నారు.

మొక్క లెక్క తప్పింది!

- క్రితంసారి నాటని మొక్కలే ఎక్కువ
- నర్సరీల్లో తగ్గిన మొక్కల ఇండెంట్

మళ్లీ మొక్కలు పెంచేందుకు బ్యాగ్ ఫిల్లింగ్ చేస్తున్న దృశ్యం

శాయంపేట, డిసెంబర్ 22 : నర్సరీల్లో పెంచే మొక్కల లెక్క తప్పింది. గతంలో నర్సరీల్లో పెంచిన మొక్కలు అలాగే ఉండిపోయాయి. దీంతో ఈ సారి నర్సరీల్లో పెంచే మొక్కల ఇండెంట్ తగ్గిపోయింది. క్రితం సారి మొక్కల ప్లాంటేషన్‌లో అలసత్వం కారణంగా నర్సరీల్లో అలాగే ఉండిపోయినట్లు తెలిసింది. మళ్లీ నర్సరీల్లో మొక్కలను పెంచే కార్యక్రమాన్ని అధికారులు మొదలు పెట్టారు. ఇప్పటికే నర్సరీల వద్ద ఎర్రమట్టి పోశారు. కొన్ని పంచాయతీల్లో కూలీలతో బ్యాగ్ ఫిల్లింగ్ చేపట్టారు. మండల పరిధిలోని 24 పంచాయతీల్లో ప్రతి ఊరికి పదివేల మొక్కలను పెంచాల్సి ఉన్నది. ఆరెపల్లి, అప్పయ్యపల్లి, నర్సింహుపల్లి, నూర్జహాన్‌పల్లిలో ఈ సారి 2వేల చొప్పున మొక్కలే పెంచుతున్నట్లు అధికారులు చెప్పారు. ఈ పంచాయతీల్లో రెండువేల చొప్పున గతంలో ఉన్న మొక్కల మెయింటెన్స్, కన్వర్జేషన్‌కు పెట్టారు. గంగిరేణిగూడెం, హుస్సేన్‌పల్లి గ్రామాల్లో 5వేలు, ప్రగతిసింగారం, గట్లకానిపర్తి, జోగంపల్లి, కొప్పుల, కొత్తగట్టుసింగారం, మైలారం, నేరేడుపల్లి, రాజుపల్లి, శాయంపేట, సూర్యనాయక్‌తండా, తహారాపూర్, వసంతాపూర్ పంచాయతీల్లో 6వేల మొక్కలు, గోవిందాపూర్, కాట్రపల్లి, సాధన్‌పల్లి పంచాయతీల్లో 3వేల మొక్కలు కొత్తగా పెంచేందుకు శ్రీకారం చుడుతున్నారు. శాయంపేటలో కేవలం 6వేల మొక్కలే పెంచుతుండగా ఇక్కడ 5వేల మొక్కలు గతంలోనే ఉండడం గమనార్హం. నిర్దేశిత లక్ష్యం ప్రకారం కేవలం పెద్దకోడెపాకలో 10వేల మొక్కలు పెంచుతుండగా, పత్తిపాకలో 9వేలు పెంచనున్నారు. అయితే కొత్తగా లక్షా 23వేల మొక్కలనే పెంచనున్నట్లు ఇండెంట్ తయారు చేశారు.గతంలో నర్సరీల్లో ఉన్న 25వేల మొక్కలు మెయింటనెన్స్ కింద, 21వేల మొక్కలను కన్వర్జేషన్ కింద పెట్టినట్లు అధికారులు చెప్పారు. అయితే 2.40లక్షలకుపైగా పెంచాల్సిన మొక్కలు ఈ సారి పాతవి ఉండడంతో భారీగా తగ్గిపోయాయి. ఈ విషయమై శాయంపేట ఈజీఎస్ ఏపీవో అనిత వివరణ కోరగా, గతంలో నాటకుండా ఉన్న మొక్కలు నర్సరీల్లో పెరుగుతున్నది నిజమేనన్నారు. దీంతో కావాల్సిన మేరకే పెంచుతున్నట్లు చెప్పారు.

ఆరెపల్లి నర్సరీలో భారీగా పెరుగుతున్న గతేడాది మొక్కలు..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్టీకిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కమిటీ బాధ్యులు

టీఎస్ యూటీఎఫ్ సభలను జయప్రదం చేయండి

న్యూశాయంపేట, డిసెంబర్ 22 : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం హంటర్ రోడ్డులోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో సంఘం నాయకులు సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 28, 29, 30వ తేదీల్లో నల్లగొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో చర్చ ఉంటుందన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, అన్నాదేవి, కోశాధికారి ఎస్ఏ రవుఫ్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, పాక శ్రీనివాస్, రవీందర్, విజయ్, పోషల కుమారస్వామి, రేణుక, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, డిసెంబర్ 22 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ ఆర్టీసీ ఎల్క్ట్రికల్ చార్జి స్టేషన్ నిర్మాణ పనుల్లో భాగంగా బాలసముద్రం సబ్‌స్టేషన్ లైబ్రరీ ఫీడర్ పరిధిలోని న్యూ బస్టాండ్ ఏరియాలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

30న బల్దియా కౌన్సిల్ సమావేశం

వరంగల్, డిసెంబర్ 22 : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు వరంగల్ మహా నగరపాలక సంస్థ కార్యదర్శి నోటీస్ జారీ చేశారు. నోటీస్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం.. ఈ నెల 30న ఉదయం 11గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో మేయర్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కలెక్టర్‌తో పాటు గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్, పలు విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

గణిత శాస్త్రంతోనే సమస్యలకు పరిష్కారం

విద్యార్థులతో మాట్లాడుతున్న ముఖ్య అతిథులు

హనుమకొండ, డిసెంబర్ 22 : గణిత శాస్త్రం సమకాలీన సమస్యలకు మార్గం చూపుతుందని తెలంగాణ శాస్త్ర, సాంకేతిక మండలి(టీజీసీఓఎస్‌టి) సభ్య కార్యదర్శి డాక్టర్ సుంకె రాజేంద్రప్రసాద్ అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని(ఎన్ఎండీ-2024) టీజీసీవోఎస్‌టీ, జాతీయ శాస్త్ర సాంకేతిక సమాచార మండలి (ఎన్‌సీఎస్‌టీసీ), విజ్ఞాన సాంకేతిక శాఖ (డీఎస్‌టీ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రప్రసాద్ శ్రీనివాస రామానుజన్ ప్రేరణాత్మక జీవితం, గణితంపై చూపిన మేధస్సు గురించి వివరించారు. గణిత శాస్త్రం యువతలో కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలపై ఆసక్తి పెంచుతుందన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ గణిత శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఆర్ భార్గవీశర్మ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో గణిత శాస్త్ర ప్రాముఖ్యత, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ నుంచి సమాజ సమస్యల పరిష్కారానికి గణిత శాస్త్ర ఆవశ్యకతను తెలిపారు. గణిత శాస్త్రం డేటా సైన్స్, కృత్రిమ మేధస్సు, శాస్త్రీయ పరిశోధనల వంటి రంగాల